సమాజంలో టీచర్ల పాత్ర కీలకం : ఎమ్మెల్యే రేవూరి

స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు, జనవరి 30 : సమాజంలో మార్పు రావాలంటే ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పీఆర్టీయూ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. సమావేశంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మండల తిరుపతిరెడ్డి, బుచ్చిరెడ్డి, చల్లా రాజిరెడ్డి, ఎంపీపీ మార్క సుమలత, జడ్పీటీసీ కక్కెర్ల రాధిక, ఎంఈవో రమాదేవి పాల్గొన్నారు. కాగా, మండల కేంద్రంలోని ఇప్పల కుంట శివారులో నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను ఎమ్మెల్యే రేవూరి ప్రారంభించారు. అలాగే, పెంచికలపేటలో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. సర్పంచ్ పర్వతగిరి రాజు, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిశీలన

పరకాల : పట్టణంలోని పాత మున్సిపాలిటీ భవనం, పోచారంలోని ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే రేవూరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాలను జిల్లా కేంద్రం తరహాలో అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, మున్సిపల్ కమిషనర్ తిరునహరి శేషాంజన్ స్వామి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చల్లా పరామర్శ

ఇంటిని పరిశీలిస్తున్న చల్లా ధర్మారెడ్డి

పరకాల/దామెర, జనవరి 30 : పరకాలకు చెందిన జర్నలిస్టు నేరెళ్ల పరశురాములు ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కాగా, బాధితుడిని మంగళవారం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. దగ్ధమైన ఇంటిని పరిశీలించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మడికొండ శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే, తోటి జర్నలిస్టులు రూ.20వేల నగదు అందించారు. కాగా, దామెర మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన పుల్యాల తిరుపతిరెడ్డి, బలభద్ర కౌసల్యమ్మ కుటుంబాలను కూడా చల్లా పరామర్శించారు. సర్పంచ్ పుల్యాల రాణి-రఘుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, ఎంపీటీసీ గండు రామకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ..


నాగరాజును పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ

శాయంపేట, జనవరి 30 : మండలంలోని నర్సింహులపల్లి ఉప సర్పంచ్ గోనె నాగరాజు తండ్రి చిన్న కొమురయ్య ఇటీవల మృతి చెందగా, మంగళవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పీఏసీఎస్ డైరెక్టర్ బగ్గి రమేశ్, బీఆర్ఎస్ నాయకులు నిమ్మల మహేందర్, ఎస్‌కే గౌస్ ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT WARANGAL
S.O.P. 6 of 2023
Between:
Vudugula Padma ... Petitioner
And
To whom so ever it may concern and another ... Respondents
To,
D1). To whom so ever it may concern
NOTICE
Please take notice that the petition filed for Succession Certificate was filed against you by the above said petitioner. The said petition is posted to on 17-04-2024 for your appearance and answer before the above Hon'ble Court. If you fail to attend before the above court either in person or through advocate on the said date by 10.30 A.M. the matter will be heard in your absence and exparte orders will be passed against you.
(By Order of the Hon'ble Court)
Sd/- RAYABARAPU BIXAPATHI
ADVOCATE
H.No. 16-6-155, PERUKAWADA
WARANGAL. Cell: 98485 99094

మార్కెట్ కార్యదర్శికి సమ్మె నోటీసులు

కాశీబుగ్గ, జనవరి 30 : దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతులతో పాటు సామాన్య ప్రజలపై హక్కుల ఉల్లంఘన చేస్తున్నందున దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా మార్కెట్ బంద్ పాటించాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం మార్కెట్ కార్యదర్శి క్యారం సంగయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. పదేళ్ల నుంచి బీజేపీ సర్కార్ దేశంలోని కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నదని ధ్వజమెత్తారు. నాయకులు గంగుల దయాకర్, ముక్కెర రామస్వామి, గన్నారపు రమేశ్, పుల్లా రమేశ్, జగదీశ్వర్, ఖాసీం, జ్ఞానేందర్, చెన్న కేశవులు, ఏక్ సుధాకర్, ఎండీ పాషా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

HOSTEL FOR SALE



★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర. సెల్: 8328620934
NTW-323251

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్స్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ :1 - సింగిల్ బెడ్ రూం & 1- డబుల్ బెడ్‌రూం, 1st ఫ్లోర్ 2-పోర్షన్స్, డబుల్‌బెడ్ రూమ్, పెంట్‌హౌస్ 1 - డబుల్ బెడ్‌రూం, పార్కింగ్ సౌకర్యం, గ్రౌండ్‌ఫ్లోర్ 1 కార్ & 3 బైక్స్, సెల్ : 9704643450/9652979107
KMM-10571

★ WGL, కొత్తవాడ, లక్ష్మీగార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గ్రౌండ్‌ఫ్లోర్ విత్ పార్కింగ్, 3- కార్స్ పార్కింగ్ & 10 బైక్స్ పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్ 2 డబుల్ బెడ్ రూమ్స్, 1st ఫ్లోర్ - 3 డబుల్ బెడ్‌రూమ్స్, IInd ఫ్లోర్ -3 డబుల్ బెడ్‌రూమ్స్ సెల్ : 9704643450/9652979107
KMM-10570

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428

CHANGE OF NAME

★I, GANDHAM NEELIMA (New Name), previously called THOTA NEELIMA (Old Name), R/o. Flat No. 301, Jaganmatha White House Apartments, Pochammamaidan, Warangal-506002, for all purposes.
NTW-14005

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి

- ఫిబ్రవరి 10వ తేదీలోగా రోడ్ల పనులు పూర్తి కావాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, జనవరి 30 : మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర నేపథ్యంలో జిల్లా పరిధిలో రోడ్ల పనులు, సైన్ బోర్డులు, భద్రతా ఏర్పాట్ల పనులను ఫిబ్రవరి 10వ తేదీలోగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా రోడ్డు సేఫ్టీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కటాక్షపూర్ వరకు రోడ్డు మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. కల్వర్టులు, ఇరుకైన వంతెనల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు మేడారం జాతర జరుగుతున్న నేపథ్యంలో రోడ్లు భవనాలు, ఎన్‌హెచ్, మున్సిపల్, కుడా, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు, బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట బారికేడ్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ వరంగల్ బస్టాండ్, హనుమకొండలోని హయగ్రీవాచారి కాంపౌండ్ నుంచి మేడారం జాతరకు ఆర్టీసీ బస్సులు ఎక్కువ సంఖ్యలో నడవనున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పర్యవేక్షించాలన్నారు. కరుణాపురం-కాజీపేట వైపు ఉన్న రోడ్డులో ఎల్లో స్ట్రిప్స్ పెట్టాలని ఆర్ అండ్‌బీ అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్ మహేందర్‌జీ మాట్లాడుతూ జిల్లాలో అగ్రంపహాడ్ జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. కాశీబుగ్గ నుంచి మొగిలిచర్ల, అక్కంపేట రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు తొలగించాలన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి ఆరెపల్లి వరకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు ఆర్ అండ్‌బీ ఈఈ రాజం తెలిపారు. కటాక్షపూర్ వరకు రోడ్డు మరమ్మతు పనులు, వంతెనల వద్ద రోడ్డు సేఫ్టీ పనులను ఫిబ్రవరి 10లోగా పూర్తి చేస్తామని ఎన్‌హెచ్ ఈఈ మనోహర్ అన్నారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ ఎంఏ బారి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగ్రాలె, ఏసీపీలు కిరణ్‌కుమార్, కిశోర్‌కుమార్, భోజరాజు, ఎంవీఐ కంచి వేణు, కుడా పీవో అజిత్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ సురేశ్‌బాబు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో గాంధీజీ వర్ధంతి..

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో కలెక్టర్, సీపీ, గ్రేటర్ కమిషనర్, అదనపు కలెక్టర్, సెంట్రల్ జోన్ డీసీపీ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.

జంతు సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- మూగజీవాలను హింసిస్తే కఠిన శిక్షలు
- కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయించాలి
- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

మాట్లాడుతున్న వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, జనవరి 30: జంతు సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం పశుసంవర్ధక శాఖ పక్షోత్సవాలపై ఆమె సమీక్షించారు. కేంద్ర ప్రభుత్వం జంతు రక్షణకు వన్యప్రాణి సంరక్షణ చట్టం, జంతు హింస నివారణ చట్టాలను చేస్తూ జంతు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందన్నారు. ఈ చట్టం మేరకు జంతువులు, పక్షులు, నీటిలో జీవించే జలచరాలను హింసించినా, హాని కలిగించినా శిక్షార్హులన్నారు. వీధుల్లో తిరిగే జంతువులపై కరుణ చూపించాలన్నారు. పెంపుడు జంతువులకు క్రమంతప్పకుండా రోగనిరోధక టీకాలు వేయించాలని సూచించారు. కేంద్రం యాంటీ రేబిస్ నిర్మూలన పథకం కింద జిల్లాకు పంపిణీ చేసిన 18,710 జంతు సంరక్ష యాంటీ రేబిస్ వ్యాక్సిన్‌ను ప్రణాళికాబద్ధంగా పెంపుడు కుక్కలు, ఊర కుక్కలకు వేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీసీపీ రవీందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, జడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

ఈవీఎంలపై ప్రచారం చేయాలి

జిల్లావ్యాప్తంగా ఈవీఎం, వీవీ ప్యాట్ల వినియోగంపై విస్తృత ప్రచారం కల్పించాలని వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆమె ఈవీఎం, వీవీ ప్యాట్‌ల అవగాహన కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఎనుమాముల గోడౌన్‌లో శిక్షణ కోసం భద్రపరిచిన రిజర్వ్ ఈవీఎం యంత్రాల్లో ఎనిమిది వీవీప్యాట్లను తీసి ఆయా నియోజకవర్గ ఈఆర్వోలకు కేటాయించినట్లు చెప్పారు. వరంగల్ కలెక్టరేట్, జీడబ్ల్యూఎంసీ, నర్సంపేట తహసీల్దార్ కార్యాలయాలు, వర్ధన్నపేట బస్‌స్టేషన్‌లో అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఆర్డీవో వాసుచంద్ర, స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, డీపీఆర్వో అయూబ్ అలీ, ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు. అనంతరం గాంధీ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

కౌకొండలో వ్యక్తి దారుణ హత్య


యుగేంధర్(ఫైల్)

నడికూడ, జనవరి 30: పాత కక్షల నేపథ్యంలో వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటన కౌకొండలో జరిగింది. దామెర ఎస్సై కొంక అశోక్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మేకల సారయ్య (బొంబాయి సారయ్య) కుమారుడు యుగేంధర్(36) దళితశక్తి ప్రోగ్రాం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. బంధువుల ఇంటి వద్ద జరిగిన కార్యక్రమానికి వెళ్లిన అతడిని అదే గ్రామానికి చెందిన మేకల సిద్ధు మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో గొడ్డలితో నరికాడు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న బాధితుడిని పరకాలకు తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. మేకల రాజవీరు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నగరంలో ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

సుబేదారి, జనవరి 30 : వరంగల్ నగరంలో ట్రాఫిక్ పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. వరంగల్ ట్రాఫిక్ సీఐ వెంకన్న ఆధ్వర్యంలో గ్రేటర్ కార్యాలయ రోడ్డుపై వాహనాలను ఆపి లైసెన్స్, రిజిస్ట్రేషన్ పేపర్స్ పరిశీలించారు. పేపర్స్ లేని వాహనాలను సీజ్ చేసి మట్టెవాడ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. తనిఖీల్లో ట్రాఫిక్ ఎస్సైలు రణధీర్, రవి, ఆర్ఎస్సై భానుప్రకాశ్ పాల్గొన్నారు.

'ఏడీఏ అవినీతిపై విచారణ చేయాలి'

నర్సంపేట, జనవరి 30: ఏడీఏ అవినీతి, అక్రమాలపై విచారణ చేయాలని రైతు కూలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుర్ర ఆనందం కోరారు. ఈ మేరకు మంగళవారం నర్సంపేటలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఏడీఏ శ్రీనివాసరావుపై విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

నర్సంపేట, జనవరి 30 : దుగ్గొండి మండలం గిర్నిబావిలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. శుభ్రత పాటించడం లేదని వినియోగదారులు ఫిర్యాదు చేయడంతో గణపతి స్వీట్‌హౌస్‌ను తనిఖీ చేశారు. దుమ్మూధూళి పడుతున్నట్లు గమనించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో రూ. 2 వేల జరిమానా విధించి మెమో జారీ చేశారు. తనిఖీలో అధికారి కృష్ణమూర్తి, కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు వృథా


వృథాగా పోతున్న తాగునీరు

చెన్నారావుపేట, జనవరి 30 : మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫైబర్ కేబుల్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో చెరువుకొమ్ముతండా, బోడమాణిక్యంతండా గ్రామాల మధ్య కేబుల్ వేస్తున్న క్రమంలో పైపు పగిలింది. మూడు రోజులుగా నీరు వృథాగా పోతున్నదని ప్రజలు తెలిపారు. వెంటనే మరమ్మతులు చేసి లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు.

18 మందికి జరిమానా

పోచమ్మమైదాన్, జనవరి 30 : వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 18 మందికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ.18,300 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ వెంకన్న మంగళవారం తెలిపారు. అలాగే, ఇద్దరికి రెండు రోజులు, మరో ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. వీరిని మామునూరు జైలుకు తరలించామని చెప్పారు.

నెక్కొండలో 'ఇంటర్‌సిటీ'కి హాల్టింగ్

నెక్కొండ, జనవరి 30: నెక్కొండలో ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుకు హాల్టింగ్ ఇచ్చారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్, మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సింగారపు సురేశ్ తదితరులు మంగళవారం రైలుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైలు ఇంజిన్‌ను పూలదండలు, కొబ్బరిమట్టలతో అలంకరించారు.

బీఆర్ఎస్ పార్టీకి గ్రాడ్యుయేట్లు అండగా ఉండాలి

- పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి
- టీవీసీసీ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి


గ్రాడ్యుయేట్లకు ఓటు నమోదు పత్రాలను పంపిణీ చేస్తున్న కేతిరెడ్డి వాసుదేవరెడ్డి

హనుమకొండ చౌరస్తా, జనవరి 30 : శాసన మండలిలో నిరుద్యోగుల పక్షాన పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీకి గ్రాడ్యుయేట్లు అండగా ఉండాలని రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం కేయూలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో క్యాంపస్ ప్రెసిడెంట్ బైరపాక ప్రశాంత్ అధ్యక్షతన వరంగల్-ఖమ్మం-నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి పలువురు గ్రాడ్యుయేట్లకు దరఖాస్తు ఫారాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ.. గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే 1.60లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడమే కాకుండా ప్రైవేట్ రంగంలో 17లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, బీఆర్ఎస్ నాయకులు వీరేందర్, కొమురయ్య, కత్తెరపల్లి దామోదర్, విజిలెన్స్ కమిటీ మెంబర్ పోలపల్లి రామ్మూర్తి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లించని వారికి రెడ్ నోటీసులు

- ప్రణాళికాబద్ధంగా పన్నులు వసూలు చేయాలి
- గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా


సమావేశంలో మాట్లాడుతున్న షేక్ రిజ్వాన్ బాషా

వరంగల్, జనవరి 30 : ఆస్తి పన్ను చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్ల పురోగతిపై మంగళవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో దశాబ్ద కాలం నాటి పద్ధతులు అవలంభిస్తున్నారని, ఇది సరి కాదన్నారు. పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించినా అమలు కాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్తి పన్నుల వసూళ్ల సమయంలోనే ట్రేడ్ లైసెన్స్ ఫీజులను వసూలు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు కేవలం 45 శాతం మాత్రమే పన్నుల వసూలు జరిగిందని, రెండు నెలల్లో వంద శాతం చేయాలన్నారు. లేకపోతే బిల్ కలెక్టర్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, నగరంలో పన్నుల వసూళ్ల తీరును అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ పరిశీలించారు. 15వ డివిజన్‌కు చెందిన స్క్రాప్ వ్యాపారి రూ.50 వేల పన్ను అదనపు కమిషనర్‌కు చెల్లించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్వో షహజాదీ బేగం, శ్రీనివాస్, ఆర్ఐ సునీల్ పాల్గొన్నారు.

నేడు రెవెన్యూ మేళా..

ప్రతి బుధవారం నిర్వహించే రెవెన్యూ (పన్నుల) మేళాలో వచ్చే వినతి పత్రాలను వారం రోజుల్లో పరిష్కరించాలని ఆదేశించారు. పన్నుల మేళాలో వచ్చిన వినతుల పరిష్కారంపై ప్రతి రోజు సమీక్ష నిర్వహిస్తానన్నారు. సమావేశంలో రవీందర్ యాదవ్, రాజేశ్, రవీందర్, సుదర్శన్, యూసుఫొద్దీన్, షహజాదీ బేగం పాల్గొన్నారు.

'బీజేపీకి చరమగీతం పాడాలి'

వరంగల్‌చౌరస్తా, జనవరి 30 : ప్రజాస్వామ్యానికి అతిప్రమాదకరమైన మనువాద మతోన్మాదాన్ని పెంచుతూ వస్తున్న బీజేపీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చరమగీతం పాడాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ(సీసీసీ) పిలుపు మేరకు ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్రప్రతాప్ అధ్యక్షతన మంగళవారం ఓంకార్ భవన్‌లో 'ముంచుకొస్తున్న మనువాద ముప్పు-లౌకిక శక్తుల పాత్ర' అంశంపై జిల్లాస్థాయి నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. లౌకిక దేశాన్ని మనువాద దేశంగా మార్చడానికి బీజేపీ కుట్ర చేస్తోందన్నారు. సమావేశంలో మంద రవి, కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, ఐతం నగేశ్, ఎగ్గని మల్లికార్జున్, గోవర్ధన్‌రాజు, అన్నెబోయిన ప్రేమలత, అంగడి అనూష, రేణుక పాల్గొన్నారు.

గాంధీజీకి ఘననివాళి


కమిషనరేట్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీపీ

సమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జనవరి 30 : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వరంగల్, హనుమకొండ జిల్లాల వ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వారిని స్మరించుకున్నారు. హనుమకొండలోని టీఎస్ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు నివాళులర్పించారు. అలాగే, పోలీసు కమిషనరేట్‌లో గాంధీ చిత్రపటానికి సీపీ అంబర్ కిశోర్ ఝా పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీపీ రవీందర్, అదనపు డీసీపీలు రాగ్యానాయక్, సంజీవ, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు. ఖానాపురం మండలం ధర్మారావుపేటలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టర్‌ను గాంధీ వర్ధంతి సందర్భంగా ఎంఈవో ప్రారంభించారు. హెచ్ఎం బీరయ్య, కరుణాకర్, శోభారాణి, రాజేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

మహాత్ముడిని విస్మరించిన బల్దియా

వరంగల్ : గాంధీని బల్దియా అధికారులు విస్మరించారు. మంగళవారం జాతిపిత వర్ధంతిని నిర్వహించలేదు. ప్రధాన కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి కనీసం నివాళులర్పించలేదని పలువురు విస్మయం చెందారు. బల్దియా కార్యాలయంలో విస్మరించి హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొనడం గమనార్హం.

నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌పై వీగిన అవిశ్వాసం

నర్సంపేట, జనవరి 30 : నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్‌పై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని కోరుతూ 15 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు 30న అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆర్డీవో కృష్ణవేణిని ఎన్నికల అధికారిగా నియమించారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు చెందిన 14 మంది కౌన్సిలర్లతో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమావేశం నిర్వహించి విప్ జారీ చేశారు. అయితే, చైర్‌పర్సన్‌తోపాటు మరో ముగ్గురు కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాకపోగా విప్ తీసుకోలేదు. మంగళవారం ఏర్పాటు చేసిన అవిశ్వాసానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు కూడా దూరంగా ఉన్నారు. కోరం లేకపోవడంతో అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు ఎన్నికకు హాజరు కాలేదు. అధికారులు ఉదయం, సాయంత్రం రెండుసార్లు ఓటింగ్‌కు సమయం ఇచ్చినా ఎవరూ హాజరు కాకపోవడంతో అవిశ్వాసం వీగినట్లు ప్రకటించారు. అనంతరం 14 మంది కౌన్సిలర్లు సమావేశం ఏర్పాటు చేసి బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

పనులు చేసినా.. బిల్లులు రాలె

గిర్మాజీపేట, జనవరి 30: గ్రేటర్ 28వ డివిజన్‌లో అభివృద్ధి పనులు చేసినా బిల్లులు ఇవ్వడం లేదని కార్పొరేటర్ గందె కల్పన ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్‌లోని పిన్నవారివీధి, బట్టలబజార్ ఫ్లైఓవర్‌పై, ఎల్లంబజార్‌లోని దూదేకులవారి వీధి, దుర్గేశ్వరస్వామి ఆలయం ప్రధానరోడ్, బొందివాగులో పూడికతీత పనులకు గ్రేటర్ అధికారులు నిధులు కేటాయించకపోవడంతో తాను రూ. 2.50 లక్షలు సొంతంగా వెచ్చించినట్లు మంగళవారం ఆమె తెలిపారు. గ్రేటర్‌కు అధికంగా ఆదాయం తీసుకొచ్చే 28వ డివిజన్ అభివృద్ధికి అధికారు లు, నాయకులు నిధులు కేటాయించకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. అలాగే, డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రూ.3.50 కోట్ల పనులు ప్రారంభించామని, నిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని వాపోయారు. ఇప్పటికైనా స్పందించాలని కోరారు.

బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మంత్రి సురేఖ

గిర్మాజీపేట, జనవరి 30: వచ్చే నెల 13 నుంచి 18వ తేదీ వరకు జరుగనున్న బట్టలబజార్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల కరపత్రాలను హైదరాబాద్‌లోని తన స్వగృహంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. మంగళవారం ఈవో ఎలపాటి రత్నాకర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు, అర్చకులు, వేంకటేశ్వర సేవా సమితి సభ్యులంతా మంత్రిని కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.

సాహిత్యంతో సామాజిక చైతన్యం : వీసీ


మాట్లాడుతున్న కేయూ వీసీ రమేశ్

హనుమకొండ చౌరస్తా, జనవరి 30: సాహిత్యంతో సామాజిక చైతన్యం వస్తుందని కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ అన్నారు. కేయూ కామర్స్ సెమినార్ హాల్‌లో తెలుగు విభాగాధిపతి బన్న అయిలయ్య అధ్యక్షతన కేయూ, వల్లంపట్ల ఆర్ట్స్ డెవలప్‌మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 'వల్లంపట్ల సాహిత్యం-సామాజిక చైతన్యం' అంశంపై సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైతన్యశీలి, ఆచరణవాది డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వర్ రావు అని అన్నారు. సాహిత్యం, సామాజిక చైతన్యం వేర్వేరు కాదన్నారు. విశిష్ట అతిథి బీఎస్ రాములు మాట్లాడుతూ సామాజిక రుగ్మతలను నిర్మూలించడానికి 5 దశాబ్దాలుగా తన కలం, గళంతో నిర్విరామంగా కృషి చేస్తున్న వల్లంపట్ల బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. కార్యక్రమంలో పర్యావరణవేత్త ప్రొఫెసర్ రతన్‌సింగ్ ఠాకూర్, కవయిత్రి అనిశెట్టి రజిత, ఆచార్య కృష్ణమాచారి, వల్లంపట్ల నాగేశ్వర్ రావు, ప్రిన్సిపాల్ నరసింహాచారి పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

పర్వతగిరి/ఐనవోలు, జనవరి 30 : గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ముందుకు సాగాలని ఎంపీపీ కమల పిలుపునిచ్చారు. పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జీపీడీపీ సమావేశం నిర్వహించారు. అనంతరం పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లను సన్మానించారు. వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఎంపీడీవో చక్రాల సంతోష్‌కుమార్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు సర్వర్, ఎంపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే, ఐనవోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మార్నేని మధుమతి అధ్యక్షతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు హాజరయ్యారు. వైస్ ఎంపీపీ తంపుల మోహన్, ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీవో రఘుపతిరెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

భద్రకాళి హుండీ ఆదాయం రూ.68.11 లక్షలు

వరంగల్, జనవరి 30 : భద్రకాళి ఆలయ హుండీలను మంగళవారం లెక్కించారు. మహా మండపంలో దేవాదాయ శాఖ పరిశీలకులు సంజీవరెడ్డి పర్యవేక్షణలో ఈవో శేషుభారతి ఆధ్వర్యంలో లెక్కింపు నిర్వహించగా హుండీ ద్వారా రూ. 68,11,510 ఆదాయం వచ్చింది. మిశ్రమ వెండి, బంగారాన్ని తిరిగి హుండీలో వేశారు. 285 అమెరికా డాలర్లు, 110 కెనడా డాలర్లు, 20 ఆస్ట్రేలియా డాలర్లు, 5 సింగపూర్ డాలర్లు, 2 మలేషియా రిగ్గిట్స్ వచ్చాయి.

నకిలీ పత్రాలతో ఇంటి నిర్మాణం

హెడ్ కానిస్టేబుల్ దంపతులపై కేసు నమోదు

సుబేదారి, జనవరి 30 : నకిలీ పత్రాలతో దరఖాస్తు చేసి ఇంటి నిర్మాణం చేపట్టిన హెడ్ కానిస్టేబుల్ దంపతులపై హనుమకొండ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. రెడ్డికాలనీకి చెందిన హెడ్ కానిస్టేబుల్ తూముల సాయిబాబా, అతడి భార్య సులోచన 2018లో జీ-ప్లస్2 ఇంటి నిర్మాణం కోసం నకిలీ అసెస్‌మెంట్ పత్రాలతో దరఖాస్తు చేసి 14శాతం ఎల్ఆర్ఎస్ చెల్లించకుండా ఇంటి నిర్మాణం చేపట్టారు. దీనిపై ల్యాదెల్ల రవీందర్ ఫిర్యాదు చేయగా మున్సిపల్ అధికారులు విచారణ చేపట్టి రద్దు చేశారు. ఎల్ఆర్ఎస్ చెల్లించని కానిస్టేబుల్ దంపతులు సులోచన, సాయిబాబాపై అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఖలీలుద్దీన్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. సాయిబాబా ధర్మసాగర్ పీఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు.

ఇద్దరు ఏఆర్ ఏసీపీల బదిలీ

సుబేదారి, జనవరి 30 : పోలీసు కమిషనరేట్‌లో ఏఆర్ ఏసీపీలుగా పనిచేస్తున్న నాగయ్య మామునూరు పీటీసీకి, సురేందర్ రామగుండం కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. అలాగే, కరీంనగర్ పీటీసీలో డీఎస్పీగా పనిచేస్తున్న గంగాధర్ వరంగల్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

కుష్టు వ్యాధిని నిర్మూలించాలి

వరంగల్/శాయంపేట, జనవరి 30 : సమాజం నుంచి కుష్టు వ్యాధిని నిర్మూలించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ యాకూబ్ పాషా అన్నారు. జాతీయ కుష్టు నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ఆనంద్ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సందెల శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, కొమురయ్య, ప్రభాకర్, సరసయ్య, మాదవరెడ్డి, సదానందం, భద్రయ్య, శివరాములు పాల్గొన్నారు. అలాగే, శాయంపేట పీహెచ్‌సీలో వైద్యాధికారి సాయికృష్ణ, సర్పంచ్ రవి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.